నాడు అభివృద్ధికి దూరం..
నేడు ప్రగతి పథం

ఆదర్శంగా నిలిచిన రామకృష్ణకాలనీ గ్రామం • ప్రభుత్వ తోడ్పాటుతో మెరుగు పడిన వసతులు

సమైక్య రాష్ట్రంలో సరైన నిధులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన రామకృష్ణకాలనీ గ్రామం నేడు ప్రగతి పథంలో దూసుకుపోతున్నది. మౌలిక వసతులను సమకూర్చుకోవడంతో పాటు సంక్షేమంలోనూ పంచాయతీ ముందున్నది. ఈ నెల 4న మరిన్ని అభివృద్ధి పనులను రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రారంభించనుండగా, గ్రామస్తుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

-తిమ్మాపూర్, అక్టోబర్ 1

రోడ్లకు ఇరువైపులా పచ్చని చెట్లతో పరిశుభ్రంగా ఉన్న రామకృష్ణ కాలనీ ప్రధాన వీధి

రామకృష్ణకాలనీ గ్రామ జనాభా సుమారు 4వేలు. మండల కేంద్రానికి దగ్గరగా, రాజీవ్ రహదారికి ఆనుకుని ఉన్నా సమైక్య పాలనలో అభివృద్ధికి నోచుకోలేదు. స్థానిక ప్రజాప్రతినిధులకు అభివృద్ధి చేయాలనే తపన ఉన్నా.. పై నుంచి నిధులు రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ రామకృష్ణకాలనీ గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించడంతో అభివృద్ధి పనులకు కేవలం ఈ టర్మ్‌లోనే రూ.3కోట్ల నిధులు రాగా, మౌలిక వసతులు మెరుగుపడ్డాయి.

వీధివీధినా సీసీరోడ్లు

ఈ నాలుగేళ్లలో గ్రామంలో రూ.మూడు కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో ప్రధానంగా సీసీ రోడ్లు దాదాపు అన్ని వీధిల్లో వేశారు. అలాగే వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం, డంప్‌యార్డ్ ఏర్పాటు చేశారు. ఇతర ప్రభుత్వ కార్యక్రమాలన్నీ సక్రమంగా నిర్వహిస్తూ పనులు చేస్తున్నారు.

పకడ్బందీగా పారిశుధ్యం..

పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ముఖ్యంగా పారిశుధ్యం నిర్వహణలో ఎంత మార్పు వచ్చింది. రోజూ పారిశుధ్య కార్మికులు వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగిస్తూ శుభ్రపరుస్తున్నారు. ఎక్కడ కూడా అపరిశుభ్రత లేకుండా చేస్తున్నారు.

త్వరలో నివేశన స్థలాలు

గ్రామంలో ఎక్కువ శాతం మంది ఇల్లు లేని వారు ఉన్న నేపథ్యంలో నివేశన స్థలాలు అందజేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇండ్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించి, స్థలాల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో అధికారులు అర్హులను ఎంపిక చేస్తుండగా.. త్వరలోనే పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి.

4న ఎమ్మెల్యే పర్యటన..

గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఈ నెల 4న గ్రామంలో పర్యటించనున్నారు. గ్రామంలోని నిర్మించిన పలు కుల సంఘాల భవనాలను ఆయన ప్రారంభించనున్నారు. ఈ మేరకు సర్పంచ్ మీసాల అంజయ్య, పాలకవర్గ సభ్యులు పర్యటన ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎమ్మెల్యే సహకారంతోనే..

మా గ్రామాన్ని ప్రస్తుత కాలంలో ఎంతో అభివృద్ధి చేశాం. ఇందుకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎంతగానో సహకరించారు. అభివృద్ధికి కావాల్సిన నిధులు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వ తోడ్పాటుతో గ్రామం ఎంతో అభివృద్ధి చెందింది. గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేతో పాటు మా పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులకు కృతజ్ఞతలు.

- మీసాల అంజయ్య, సర్పంచ్ (రామకృష్ణ కాలనీ)

పరిశుభ్రతతోనే అంటువ్యాధులకు అడ్డుకట్ట

చిగురుమామిడి, అక్టోబర్ 1: ప్రజలు తమ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చని ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపీడీవో నర్సయ్య పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చిగురుమామిడిలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు శ్రమదానంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామాల్లో పేదరికం, నిరక్షరాస్యతతో ప్రజలకు పరిశుభ్రతపై సరైన అవగాహన ఉండడం లేదన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని చైతన్యవంతం చేస్తున్నదని తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో మహిళా సంఘాలు, యువజన సంఘాలు పాల్గొనడం సంతోషకరమని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు శ్రీమూర్తి రమేశ్, అందె స్వరూప, బెజ్జంకి లక్ష్మణ్, ఎంపీటీసీ మేడబోయిన తిరుపతి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు చిన్న ముల్కనూర్ శాఖ మేనేజర్ బాలసాని అరుణ్ కుమార్, జన వికాస గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ సీఈవో పెండ్లి సంపత్ కుమార్, ఉప సర్పంచులు జంగ శ్రీనివాస్ రెడ్డి, తోట సతీశ్, వార్డు సభ్యుడు వంతడుపుల దిలీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు బోయిన్‌పల్లి రాజేశ్వరరావు, వెంకటరమణారెడ్డి, రాంకీ, వెంకటరమణ, ఈజీఎస్ ఇన్‌చార్జి ఏపీవో రాజయ్య, టీఏలు దుడ్డేల అంజలి, ఆశ, వెంకటేశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, బ్యాంక్ సిబ్బంది వీ స్వాతి, సత్తినేని తిరుపతి, చింతల చైతన్య, దుగ్యాని సంపత్, జేవీఆర్డీఎస్ సంస్థ ప్రతినిధి పెసరి రాజు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 18 గొర్రెలు మృతి

చిగురుమామిడి, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని రాజన్నపల్లెలో వీధి కుక్కల దాడిలో 18 గొర్రె పిల్లలు మృతి చెందాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. అన్న సమ్మయ్య తన గొర్రెలను ఇంటి ముందు దొడ్డిలో ఉంచగా, చుట్టూ ఇనుప జాలీలు ఉన్నప్పటికీ కుక్కలు వాటిని తోసుకొని గొర్రె పిల్లలపై దాడి చేసి చంపేశాయి. దీంతో సమ్మయ్య జీవనాధారం కోల్పోయాడని, ప్రభుత్వం ఆదుకోవాలని యాదవ సంఘం అధ్యక్షుడు ముక్కెర సదానందం, ఉపాధ్యక్షుడు ముక్కెర మల్లేశం, డైరెక్టర్లు కాశవేని ఓదెలు, చౌదరి మనోజ్, పోతరవేని అనిల్ కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కళాశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలతో వలంటీర్లు

తిమ్మాపూర్, అక్టోబర్ 1: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాగేశ్వరి కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డీ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించగా, వలంటీర్లు పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించారు. కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వీణవంక, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కష్ట సుఖాలను పంచుకున్నారు. అనంతరం ఆడిపాడి సందడి చేశారు. గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండలంలో ముఖ్యుల పర్యటన

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 1: మానకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని పచ్చునూర్, వెల్ది గ్రామాల్లో సోమవారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా చోట్ల పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, ఆర్బీఎస్ కన్వీనర్లు, అనుబంధ సంఘాలు, అందరూ హాజరై విజయవంత చేయాలని కోరారు.

పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం

మానకొండూర్, అక్టోబర్ 1: పద్మశాలీ సంఘం మానకొండూర్ మండల కార్యవర్గాన్ని ఆదివారం ప్రకటించారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వాసాల రమేశ్, ఉపాధ్యక్షులు స్వర్గం నర్సయ్య, గడ్డం వెంకటేశం, దీకొండ లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి వడ్నాల రవీందర్ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా దేవసాని సంపత్, కార్యదర్శిగా చిలువేరి కనకరాజు, ఉపాధ్యక్షులుగా బైరి ఎల్లయ్య, ఇప్పెనపల్లి కుమారస్వామి, ఆడెపు రమేశ్ ఎన్నికకాగా, సంయుక్త కార్యదర్శిగా దాసరి కొమురయ్య, సహాయ కార్యదర్శులుగా వొడ్నాల బాలలింగం, గుర్రం రవీందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గ్యాజంగి తుకారాం, ప్రచార కార్యదర్శిగా గుండా లక్ష్మీనారాయణ, కోశాధికారిగా శ్రీరాముల నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా గడ్డం రమేశ్, చిలగాని రవీందర్, ముఖ్య సలహాదారుగా ఊషకోయిల చంద్రమౌళి ఎన్నికయ్యారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిగురుమామిడి, అక్టోబర్ 1: మండలంలోని రేకొండ గ్రామంలో సంగేం బాలు అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం బాధిత కుటుంబానికి మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.10 వేల నగదు, 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో మిలీనియం యూత్ క్లబ్ అధ్యక్షుడు తిప్పారపు సురేశ్, ప్రధాన కార్యదర్శి చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి సునీల్, సంయుక్త కార్యదర్శి బండారి రవికుమార్, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అప్పాల రమేశ్, పరుపాటి మహిపాల్ రెడ్డి, గందె చిరంజీవి, దుడ్డేల శ్రీనివాస్, భాషాబత్తిని శ్రీనివాస్, పరకాల రమేశ్ తదితరులున్నారు.

గట్టుదుద్దెనపల్లిలో..

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన కనకం రాజమ్మ మృతి చెందగా, ఆదివారం బాధిత కుటుంబానికి 'మేము సైతం గ్రామ సేవకు' యువకులు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇక్కడ మ్యాదరి తిరుపతి, మడ్డి మల్లికార్జున్, మడ్డి మనోహర్, మడ్డి నరేశ్, మ్యాదరి మల్లేశం, పంజాల రమేశ్, బొడ్ల శ్రీనివాస్, మడ్డి శ్రీకాంత్, మడ్డి శ్రీనివాస్, మొలుగూరి నగేశ్, గంగిశెట్టి శివ తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ యూత్ నూతన కార్యవర్గం

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 1: మండలంలోని రేణిగుంట గ్రామంలో ముదిరాజ్ యువజన విభాగం కమిటీని ఆదివారం సంఘ కార్యాలయ ఆవరణలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనెల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కుంభం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా రేగుల సంపత్, సంయుక్త కార్యదర్శిగా పండుగ సురేశ్, కోశాధికారిగా గోనెల వంశీ, గోనెల సంతోష్, కార్యవర్గ సభ్యులుగా పెసరి లక్ష్మణ్, రెడ్డవేని అనిల్, పండుగ రమేశ్, పెసరి వంశీ, కుంభం అశోక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంభం శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు గోనెల రాజు, ఉపాధ్యక్షుడు పండుగ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆరె కుల సంఘం గ్రామాధ్యక్షుడిగా నరేశ్

గన్నేరువరం రూరల్, అక్టోబర్ 1: మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో ఆరె కులసంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మర్దనపేట నరేశ్, ఉపాధ్యక్షుడిగా కుసుంబ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా లాసాని సంతోష్, కార్యదర్శిగా పకీడే శ్రీనివాస్, కోశాధికారిగా ఇరువాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా లాసాని రాజయ్య, దోపాట రాములు, కుసుంబ రవీందర్, పకీడే మహేందర్, లాసాని మొండయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుల సంఘం అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు.

ఆటో ఓనర్, డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడిగా ఎల్లయ్య

గన్నేరువరం రూరల్, అక్టోబర్ 1: మండల ఆటో ఓనర్, డ్రైవర్ల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం గుండ్లపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిని ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా బొంగాని రామ్, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ మహేశ్, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, అల్లెపు స్వామి తదితరులు ఎన్నికయ్యారు.

సాంస్కృతిక కళాకారుల నూతన డివిజన్ కమిటీ

వీణవంక, అక్టోబర్ 1: సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు తాండ్ర శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెద్ది నారాయణరెడ్డి(చల్లూరు), బిజ్జిగిరి తిరుమల (తుమ్మనపల్లి), సంయుక్త కార్యదర్శిగా కొండపర్తి స్వరూప (ఎలబోతారం)ను జిల్లా అధ్యక్షుడు వైఎస్ శర్మ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కళాకారుల సమాఖ్య సంఘం బలోపేతానికి కృషి చేయాలని తాండ్ర శంకర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబాసి నారాయణ, యాళ్ల పద్మ, ప్రధాన కార్యదర్శి ఆవునూరి సుధాకర్, మండలాధ్యక్షుడు గడ్డం నారాయణ, ప్రధానకార్యదర్శి గోనెల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బోళ్ల కొమురయ్య, నాయకులు రామస్వామి, చంద్రయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.